సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 4 మార్చి 2024 : పేజీలు 9


## ప్రతి ఒక్కరు చిన్నాలకు

# పోలియో చుక్కలు వేయించాలి





### -రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటుకోసం తల్లిదండ్రులు తమ 0-5 సంవత్సరాలలోపు చిన్నారులకు తప్పని సరిగ్గా పోలియో చుక్కల మందును వేయించాలని రాష్ట్ర రవాణా,బి.సి. సంక్షేమ శాఖ,జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం చింతల్‌బస్తీలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర లాంఛనంగా ప్రారంభించి, పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశ ప్రజల సహకారంతో కేంద్ర ప్రభుత్వం 27వ సారి పోలియో చుక్కల మందు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. మిగతా 2లో

## గాయత్రీ నగర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : రానున్న రోజుల్లో గాయత్రీ నగర్ కు మరిన్ని మౌలిక వసతుల కల్పనకు అధిక నిధులు వెచ్చిస్తూ కాలనీని పూర్తిస్థాయిలో అభివృఎద్ధి చేసి, గాయత్రీ నగర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే వివేకానంద పేర్కొన్నారు. ఆదివారం 132-జీడిమెట్ల డివిజన్ గాయత్రి నగర్ కాలనీలో 36 లక్షల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృఎద్ధి చేశానని నేను చేసిన అభివృఎద్ధిని చూసి ముచ్చటగా మూడవసారి 85576 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు, గాయత్రి నగర్ కాలనీవాసులకు కృఎతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, శ్రీదేవి రెడ్డి, గాయత్రీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సుమేర్ సింగ్, అచ్యుత్ రావు, శర్మ, రాజు, విజయ్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, వయొలెట్ జార్జి, సంతోషి, సుధ, సంధ్య, రేణుక, తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం

## నూతన కార్యవర్గం ఏర్పాటు

- అధ్యక్షుడిగా ఎంఎం రహమాన్, ప్రధాన కార్యదర్శిగా టి.రమేష్‌బాబు
- చీఫ్ అడ్వైజర్‌గా ఎండి మునీర్, ఢిల్లీ ప్రతినిధిగా పి.సురేష్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ఇటీవలే ఏర్పడిన తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం (టీయూజేఎస్) నూతన కార్యవర్గం ఏర్పాటైంది. హైదరాబాద్ నగరం నాంపల్లిలోని టీజీఓస్ కార్యాలయంలో ఆ సంఘం కోర్ కమిటీ సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. టీయూజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంఎం రహమాన్, ప్రధాన కార్యదర్శిగా తాటికొండ రమేశ్ బాబు, కోశాధికారిగా యాటకర్ల మల్లేశ్, ఉపాధ్యక్షులుగా కందుకూరి రమేశ్ బాబు, సాదిక్ పాషా, పసునూరి రవీందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా 2లో

# పీవీస్ఫూర్తితో ఐటీని అభివృద్ధి చేస్తాం : మంత్రి శ్రీధర్ బాబు



## పీవీకి భారత రత్నపై బ్రాహ్మణసంఘాల హర్షం

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : బ్రాహ్మణ సంఘాల నేత జమలాపురం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దేశ పూర్వప్రధాని పీవీనరసింహారావుకు కేంద్రప్రభుత్వం భారత రత్న ఇవ్వడాన్ని పురస్కరించుకుని బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు, నేతల సమావేశం రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. వివిధ బ్రాహ్మణ సంఘాలనేతలు , పీవీకుటుంబసభ్యులు ఈ కార్యక్రమంలోపాల్గొని ప్రధాని మోడికి కృతజ్ఞతలు చెప్పారు.పీవీ బహుముఖప్రజ్ఞను,స్ఫూర్తినికీర్తించారు. రజని,శారద,పీవీ ప్రభాకర్‌రావు,వేణుగోపాలరావు,చకిలం అనిల్, కాంగ్రెస్‌నేత జీవన్‌రెడ్డి, రుద్రవీణబాలసుబ్రహ్మణ్యం, సుధాకరన్‌లుపాల్గొన్నారు.

ముఖ్యఅతిథిగా తెలంగాణ ఐటీ శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు హాజరయ్యారు.జిల్లాల పునర్‌వ్యవస్థీకరణ చేస్తే వరంగల్,కరీంనగర్ ప్రాంతాల్లో కొత్తజిల్లాకు పీవీ పేరు పెట్టాలని బ్రాహ్మణసంఘాలు కోరాయి. ట్యాంక్ బండ్‌పై పీవీ విగ్రహం పెట్టాలని,ప్రతిజిల్లా కే ంద్రంలో పీవీ విగ్రహాలను పెట్టాలని సూచించారు. దేవాదాయ ధర్మాదాయశాఖలో ధూపదీపనైవేధ్యాలు, ఇతర పురోహిత సంబంధ జీవీలను సవరించి మేలు చేయాలని ,గత 7నెలలుగా అందని జీతాలను కాంగ్రెస్ ప్రభుత్వం విడుల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. మిగతా 2లో

# పీవీస్ఫూర్తితో ఐటీని అభివృద్ధి చేస్తాం

**మొదటిపేజీ తరువాయి...** తెలంగాణబ్రాహ్మణపరిషత్ పేద బ్రాహ్మణుల సంక్షేమానికి ఉపయోగపడేలా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న బ్రాహ్మణనేతలనే ఛైర్మెన్‌లుగా నియమించాలని,విదేశాల్లో బ్రాహ్మణపరిషత్ నిధులతో చదువు కుంటున్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని బ్రాహ్మణసంఘాలనేతలు కోరారు.ఆపదలను అవకాశాలుగా మార్చుకునే నైపుణ్యం పీవీలో ఉందని,బహుముఖ ప్రజ్ఞ,సముద్రమంత విశాలమైన వ్యక్తిత్వమని పలువురు కీర్తించారు. ముఖ్యఅథిగా తెలంగాణ ఐటీ శాఖామంత్రి దుద్ధిళ్ళశ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో నగరంలో శంకుస్థాపన అయిన ఐటీవిస్తృతికి,ఖ్యాతికి తానుచిత్తశుద్ధితో కృషిచేస్తానని మంత్రి శ్రీధర్‌బాబుపేర్కొన్నారు.బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.పీవీ బహుముఖప్రజ్ఞను అందుకోవడం ఎవరి వల్లసాధ్యం కాదని,తనతండ్రి శ్రీపాదరావుకు గురువుపీవీ అనిఅన్నారు.పీవీస్ఫూర్తితో ,ఆయన ఆశయాల సాధనకు నిరంతరం కృషాచే స్తామని మంత్రి పేర్కొన్నారు.పీవీ కుటుంబసభ్యులు కూడా మేధావివర్గం,హుందాతనం,ఆచరణ లక్షణాలన్నీ పీవీ జీన్స్‌గా వచ్చాయని అభినందించారు .పీవీ కీర్తిని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుతరాలకు అందించేలాప్రతిష్టాత్మక కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.కాంగ్రెస్‌నేత జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం అమలు అవుతున్న ఎన్నోపథకాలు పీవీ ఆరంభించనవేనని అన్నారు.జమలాపురం శ్రీనివాసరావు,పీవీ కుటుంబసభ్యులతో ఈ కార్యక్రమం రవీంద్రభారతిలో జరిగింది.లత, వేణు గోపాల రావుపవన్‌శర్మ, పీవీప్రసాద్,వాసుదేవశర్మ,వింజమూరి,భూపతిరావు,బండారురాంప్రసాద్,చమద న్‌మోహన్,రమేశ్‌కులకర్ణి,సుధాకిరణ్,వల్లీశ్వర్,గోపీకృష్ణశర్మ,నెల్లుట్ల రాధామనోహర్,దైవజ్ఞశర్మ,శారద పాల్గొన్నారు.ప్రతిపక్షనేతలకు కూడాపీవీ ప్రాధాన్యం ఇచ్చారని,పీవీ తో నిరంతరం ప్రతిపక్షనేతలే స్నేహంగా ఉండేవారని,రామాలయనిర్మాణానికి మొదట ట్రస్టును ఏర్పాటు చేసింది కూడా పీవీనేననిపలువురు పీవీనికీర్తించారు.శ్రీలక్ష్మి కూచిపూడి డ్యాన్స్ అకాడమీ నృత్యగురువు అనుదీప్తి శిష్యుల నృత్యం అలరించింది. కీర్తనమనస్వి, హస్విత, అమృత,ఆనందభైరవి,ధనశ్రీ,కీర్తిప్రియ,ఆశ్రిత చిన్నారులు సంప్రదాయనృత్యాలు చేసారు

## తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం

# నూతన కార్యవర్గం ఏర్పాటు

**మొదటిపేజీ తరువాయి...** జాయింట్ సెక్రటరీలుగా కాజిపేట నరేందర్, జనార్ధన్, బి సుమబాల, సప్తగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అబ్బాస్ ఎన్నికయ్యారు. ఉద్యమ జర్నలిస్టుల సంఘం ప్రధాన సలహాదారుగా ఎండి మునీర్, ఢిల్లీ ప్రతినిధిగా పి.సురేష్‌ను కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు రహమాన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన పదేళ్లలో ఉద్యమ జర్నలిస్టులు ప్రభుత్వపరంగా ఎలాంటి గుర్తింపునకు నోచుకోలేకపోయారని, ఆనాటి ఉద్యమ స్ఫూర్తితో యువ జర్నలిస్టులను కలుపుకొని వారి హక్కులు, సంక్షేమం కోసం తమ సంఘం పనిచేస్తుందని స్పష్టం చేశారు. వచ్చే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని జర్నలిస్టుల ప్రతిభా పాటవాలను ప్రపంచానికి చాటే పలు కార్యక్రమాలతో ముందుకెళ్తూ.. ఉద్యమ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఈ సంఘాన్ని మరింత విస్తృాఎతం చేయాలని తీర్మానించారు.

నమస్తే నోటీసులపై ఖండన

తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలంగా వ్యవహరించిన కందుకూరి రమేశ్ బాబుకు నమస్తే తెలంగాణ యాజమాన్యం వంద కోట్ల రూపాల పరువు నష్టం దావా వేస్తూ నోటీసులు పంపడాన్ని టీయూజేఎస్ నూతన కార్యవర్గం ఖండించింది.. ఉద్యమ పత్రికగా చెప్పుకునే నమస్తే తెలంగాణ సాటి



ఉద్యమకారుడి భావ ప్రకటనా స్వేచ్ఛను హరించే ప్రయత్నం చేయడం సరికాదని పేర్కొంది. సదరు నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని కార్యవర్గం డిమాండ్ చేసింది. ఈ విషయంలో కందుకూరి రమేశ్‌బాబుకు, నోటీసులు ఎదుర్కొన్న జర్నలిస్టులందరికీ పూర్తిగా మద్దతునివ్వాలని పిలుపునిచ్చింది.

టీయూజేఎస్ సభ్యత్వం ప్రారంభం

ఉద్యమ జర్నలిస్టుల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం రోజున ప్రారంభించగా.. తొలి సభ్యత్వాన్ని ప్రధాన కార్యదర్శి రమేష్‌బాబు అధ్యక్షుడు రహమాన్‌కు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు చేపట్టనున్నట్టు ప్రధాన కార్యదర్శి టి.రమేష్‌బాబు వెల్లడిరచారు. ఉమ్మడి జిల్లా యూనిట్‌గా సభ్యత్వ కార్యక్రమం కొనసాగించాలని, కన్వీనర్, కో కన్వీనర్లను నియమించాలని సమావేశంలో తీర్మానించారు.

## ప్రతి ఒక్కరు చిన్నాలకు

# పోలియో చుక్కలు వేయించాలి

**మొదటిపేజీ తరువాయి...** ప్రజల సహకారం లేకపోతే ఈ కార్యక్రమం విజయవంతం కాదన్నారు. దేశం పోలియో రహిత దేశంగా మారిందంటే నిరంతర కార్యక్రమాలవల్లే సాధ్యం అయిందని,హైదరాబాద్‌లో 2007 తర్వాత ఒక్క కేసుకూడా నమోదు కాలేదని ఆయన గుర్తు చేశారు. ఆరోగ్యమే మహాభాగ్యమని,ప్రజల ఆరోగ్యంకోసం రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. హైదరాబాద్ నగరంలో పోలియో చుక్కలు వేసేందుకు 2800 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, బస్ స్టాప్‌లలో,హాస్పిటల్స్‌లో 85 ట్రాన్సిట్ పాయింట్స్,123 మొబైల్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాంపల్లి ఏమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కోరిక మేరకు సరోజినీ,నిలోఫర్ ఆసుపత్రి అభివృద్ధికి త్వరలోనే హాస్పిటల్‌ను సందర్శిస్తానని ఆయన చెప్పారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రసంగిస్తూ తల్లిదండ్రులు తమ పిల్లల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని, ప్రతి ఒక్కరూ తమ సమీప పోలియో బూత్‌లో పోలియో చుక్కలు వేయించాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, గతంలో పోలియో ద్వారా అంగ వైకల్యంతో జీవితాంతం దుర్భర పరిస్థితులను ఏదుర్కొనే వారన్నారు. దేశంలోని 140కోట్ల జనాభాలో ఒక్క కేసుకూడ నమోదు కాలేదని,పోలియో మహామ్మారిని నిరూలించడం జరిగిందని,భారత స్వాతంత్ర్యం అనంతరం సాధించిన విజయాల్లో ఇది అత్యంతమైనదని,పోలియో రహిత సమాజం కోసం నిరంతరం తమ 0–5సంవత్సరాలలోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయించాలన్నారు. హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా ఐదు సంవత్సరాలలోపు 5,06,930 మంది చిన్నారులు ఉన్నారని, వీరికోసం 2800 పల్స్ పోలియో బూత్‌లు 85 ట్రాన్సిట్ కేంద్రాలు, 79 మొబైల్ బృందాలు,11200 మంది సిబ్బందిని రంగంలోకి దింపామన్నారు. 245 హై రిస్క్ ఏరియాలను గుర్తించడం జరిగిందని, తల్లిదండ్రులు,వాలంటీర్లు, వైద్య సిబ్బంది సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ఈ నెల 4,5,6 తేదిల్లో ఇంటింటా పోలియో చుక్కలు వేయడం కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏమ్మెల్యే మాజిద్ హుస్సేన్,పలువురు కార్పొరేటర్లు, హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జె. వెంకటి,జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి,ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎం.లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బీపల్స్ పోలియో చుక్కలు వేసే విషయంలో నిర్లక్ష్యం వద్దని, పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దామని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పుష్పక్ అపార్ట్మెంట్స్ లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో సెంటర్ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ సురేష్ రెడ్డిలు పాల్గొనిచిన్నారులకు పోలియో చుక్కలు వేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు 0–5 సంవత్సరాలలోపుపిల్లలకు పోలియో డ్రాప్స్ వేయించాలని సూచించారు.

## ఘనంగా నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 130సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ వీరస్వామి బస్తి నల్ల పోచమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం పునః ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ భారతదేశ సంస్కృాఎతిలలో సప్తమాతృాఎకలైన అమ్మవార్లను పూజించడం భాగమని, అమ్మవారిని పూజించడం ద్వారా చీడపీడలు తొలగి ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవిస్తారని ప్రజల నమ్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, డాక్టర్ హుస్సేన్, మహమ్మద్ యూసుఫ్, పందిరి యాదగిరి, మన్నే బాలేష్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుదర్ర అశోక్, ఆలయ కమిటీ నిర్వాహకులు వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, సూర్యకాంత్, ఇంద్రారెడ్డి, కుశాల్ రావు, గజ, సంగమేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా సంక్షేమ పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం : మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనిరుపేదలకు సంక్షేమ పథకాలను అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వం తగిన లక్ష్యంగా పెట్టుకుందని,మహిళల ఆర్థికాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించేందుకోసం రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర రవాణా,బి.సి. సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం అమీర్‌పేట్‌లోని ధరంకరం రోడ్డు ప్రక్కనగల గృహాల్లో గృహజ్యోతి పథకం కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించి,స్వయంగా మీటర్ రీడింగ్ తీసి,జీరో బిల్లును మహిళలకు అందజేశారు. అనంతరం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఏన్నికలకు ముందు ఇచ్చిన గ్యారంటీల్లో తెలంగాణ ప్రజలకు ఇప్పటికే పది లక్షల ఆరోగ్యశ్రీతోపాటు మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం,రూ.500లకే గ్యాస్ పథకం,200 యూనిట్లవరకు ఉచిత విద్యుత్ పథకానిన అమలు చేశామన్నారు. మిగతా పథకాలకు త్వరలో అమలు చేస్తామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలుతో సుమారు వేయ్యి రూపాయల విలువైన కరెంట్‌ను ప్రతి మీటర్‌పై లబ్దిదారునికి ఇవ్వడం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఏన్నికల ఫలితాలు వచ్చి,90 రోజుల్లోనే ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని,మార్చి,11న ఇందిరమ్మ ఇళ్ళతోపాటు మిగతా వాగ్దానాల్ని పూర్తి చేస్తామని,ఈ పథకాలవల్ల మహిళా సాధికారత రావడమేగాక,మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి,ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్ నియోజకవర్గంలో చిన్నారులకు పోలియో చుక్కల మందు వేసిన ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్

అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః

పల్స్ పోలియో మందుల కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆదివారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలవద్ద చిన్నారులకు పోలియో చుక్కల మందును వేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు,మజ్లీస్ పార్టీ నేతలు,డాక్టర్లు, అంగన్‌వాడి టీచర్లు,నర్సులు,ఆయాలు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# అంగ వైకల్యం లేని అందమైన బాల్యం చిన్నారుల హక్కు



## అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్, పర్వత నగర్ ప్రభుత్వ ఆసుపత్రి, జనప్రియ నగర్ కచేరి, శివాజీ నగర్ అంగన్వాడి సెంటర్, రాజీవ్ గాంధీ నగర్ బస్తీ దవాఖాన, సబ్దర్ నగర్ అంగన్వాడీ సెంటర్ లలో ఆదివారం కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ పల్స్ పోలియో సందర్భంగా అయిదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చక్కని జీవితానికి రెండు చుక్కలు, అంగ వైకల్యం లేని అందమైన బాల్యం చిన్నారుల హక్కు అది అందించడమే మనందరి బాధ్యత అని ఆమె తెలిపారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిద్దాం అని పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం అని ఆమె తెలిపారు. ప్రజలందరూ తమ తమ బస్తీలలో ఏర్పాటు చేసిన సెంటర్ లలో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు తీసుకెళ్లి పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని, అలాగే జ్వరం, జలుబు, దగ్గు, మరేవైనా అనారోగ్య సమస్యలేమైనా ఉన్న వారికి పోలియో చుక్కలు వేయరాదని, ఇంటింటికి వెళ్లి పోలియో డ్రాప్స్ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, భద్రునాయక్, జ్ఞానేశ్వర్, అబ్దుల్ హమీద్, సలావుద్దీన్, విజయ్, అస్లాం, కళ్యాణ్ నాయక్, షేక్ రఫీక్, బాలయ్య, ఎల్లం, బ్రహ్మ, కోదండం, అమ్ములు, లక్ష్మి, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రయ్-అకృతి యొక్క వరల్డ్ హియరింగ్ డే ఈవెంట్ 2024

హైదరాబాద్: మేజర్ న్యూస్: ఇయర్ అండ్ హియరింగ్ కేర్ రంగంలో ఆశ్రయ్ అకృాఎతి ఆదివారం ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని జరువుకోవడంతో మరోసారి ప్రముఖ స్థానాన్ని ఆక్రమించింది. ఈ కార్యక్రమం ది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఇండియా) భవన్‌లో జరిగింది. , ఇయర్ అండ్ హియరింగ్ కేర్‌ను స్పష్టమైన వాస్తవికతగా మార్చడంలో సంస్థ యొక్క తిరుగులేని నిబద్ధతను ప్రదర్శించింది. విశిష్ట ముఖ్య అతిథి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఉన్నత విద్య, పాఠశాల విద్య ఐఏఎస్ బి. వెంకటేశం, తెలంగాణ అతిథులతో కలిసి ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు – యోగితా ఆప్టే, లీడ్, సీఎస్ఆర్, పెర్సిస్టెంట్ సిస్టమ్, డాక్టర్ జనార్దన్ రావు జగిని, సీనియర్ కాక్లియర్ ఇంప్లాంట్ సర్జన్, కిమ్స్ హాస్పిటల్, డాక్టర్ రావు కడప, డైరెక్టర్, డా. రావుస్ ఇఎన్టి హాస్పిటల్, సూపర్ స్పెషాలిటీ ఇంటర్నేషనల్ హాస్పిటల్, డాక్టర్ సంపూర్ణ ఘోష్, హెడ్–నెక్ సర్జన్, మెడికోవర్ హాస్పిటల్, డాక్టర్ శ్రీనివాస్ చీఫ్ ఆడియాలజిస్ట్ సీనియర్ ఇంప్లాంటేషన్ ఆడియాలజిస్ట్, డా. శివ ప్రసాద్ బొడ్డుపల్లి, క్లినిలో చీఫ్ ఆడియాలజిస్ట్ కాక్లియర్ ఇంప్లాంట్, శ్రావ్య స్పీచ్ హియరింగ్ సెంటర్, మరియు ఆశ్రయ్ అకృాఎతి డైరెక్టర్ స్థాపకుడు డిపికే బాబు. వినికిడి ఆరోగ్యం గురించి జ్ఞానం మరియు అవగాహన యొక్క ప్రకాశానికి ప్రతీకగా దీపం వెలిగించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. విశిష్ట అతిథులు కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీల యొక్క పరివర్తన ప్రభావం గురించి అంతర్దృష్టులను పంచుకున్నారు, వినికిడి లోపం ఉన్న పిల్లల జీవితాన్ని మార్చే ప్రయాణాన్ని నొక్కి చెప్పారు. బి. వెంకటేశం పిల్లలకు వినికిడి యంత్రాలు, సౌండ్ ప్రాసెసర్‌లను స్వయంగా అందజేయడం ప్రేక్షకులను ఎంతగానో కదిలించింది. ముఖ్య అతిథి బి. వెంకటేశం అనేకమంది వినికిడి లోపం ఉన్న పిల్లలకు కొత్త జీవితాన్ని అందించడంలో సంస్థ యొక్క పాత్రను గుర్తిస్తూ, ఆశ్రయ్ అకృాఎతిని తన ప్రశంసనీయమైన సామాజిక కర్తవ్యం కోసం కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆశ్రయ్ అకృాఎతి శ్రవణ శాస్త్రవేత్తలకు అవార్డుల ద్వారా సమాజంలో సానుకూల ప్రభావం చూపేవారిని గుర్తించి, శబ్దం–ప్రేరిత వినికిడి లోపం యొక్క బుక్‌లెట్‌ను విడుదల చేసింది. ఆశ్రయ్ అకృాతి వ్యవస్థాపకుడు, డైరెక్టర్, బాబు మాట్లాడుతూ వినికిడి లోపం అనేది ఒక అదృాఎశ్య వైకల్యమన్నారు.






కాప్రా, మేజర్ న్యూస్.. పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా పోలియో చుక్కల కార్యక్రమం ప్రభుత్వం 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు మూడు రోజుల రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాటు పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సందర్శించి చిన్న పిల్లలకు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు పోలియో చుక్కలు వేశారు.



భవాని నగర్ సొసైటీ ఆఫీసులో చిన్న పిల్లలకు పల్స్ పోలియో కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి , సోమశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు. (కాప్రా, మేజర్ న్యూస్)



కాప్రా, మేజర్ న్యూస్.. మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ని అదివారం షామీర్పేట్ లోని నివాసంలో చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు డి నాదం. రైల్వే బోర్డు మెంబర్ లక్ష్మణ్ గౌడ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు చల్ల ప్రభాకర్, మోర్చా అసెంబ్లీ కో కన్వీనర్ నాగమణి , డివిజన్ ప్రధాన కార్యదర్శి దూడల రామకృాఎష్ణ గౌడ్, డివిజన్ యువ మోర్చా అధ్యక్షులు వరగంధం రాంబాబు మర్యాద పూర్వకంగా కలిశారు.

# పోలియో రహిత సమాజం మన లక్ష్యం

## సుందరయ్య పార్కులో పోలియో చుక్కలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ప్రతి చిన్నారి ఆరోగ్యాంగా పెరగాలనే ప్రభుత్వాల లక్ష్యాలకు వ్యక్తులుగా అందరం సహకరించాల్సిన అవసరం ఉందని, వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ (సుందరయ్య పార్క్ ) అధ్యక్షులు వివేక్ అన్నారు. పోలియో దినం –మర్చి 3 ను పురస్కరించుకొని ఆదివారం సుందరయ్య పార్కులో చిన్నారులకు పోలియో చుక్కలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వివేక్ పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆయన మాట్లాడుతూ. .. మన దేశంలో పోలియో మహమ్మారిని తరిమి కొట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం, ప్రతి ఏడాది కార్యక్రమం కొనసాగించడం అద్భుతమన్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి గౌడ్, కవ్వాళ రాజేందర్, చంద్రశేఖర్, సిరిగిరి కిరణ్, సుభాష్ పోలియో కార్యక్రమం ఏ ఎన్ ఎం లు లలిత, మరియమ్మ, కళ్యాణి మరియు రెహమాన్ పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు



బోరబండ, మేజర్ న్యూస్ : రెండు చుక్కలు వేయించండి పోలియో పై విజయం సాధించండి అని బోరబండ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పావనం శివ శంకర్ అన్నారు. ఆదివారం బోరబండ డివిజన్ లో ఎన్‌టిఆర్ నగర్‌లో ఏర్పాటు చేసిన పోలియోచుక్కల కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఐదేళ్ల లోపు ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఇది బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కునే ఏకైక మార్గమని పోలియో చుక్కలు వేయిద్దాం పోలియోరహిత సమాజాన్ని సృాఎష్టిద్దాం..అని ఈసందర్భముగా ఆయన అన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. ఐదు సంవత్సరాలు లోపు పిల్లలుకు పోయె రెండు చుక్కలు వేసి వారి బంగారు భవిష్యాఎతుకు పిలుపునిచ్చారు. రాన్ని వ్యాప్తి గా పోలియ చుక్కలు సందర్భంగా ఆదివారం చర్లపల్లి లో చిన్న పిల్లలు కార్పోరేటర్ శ్రీదేవి పోలీయె చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ ప్రభుగౌడ్. యాదగిరి టి రెడ్డి కెవిఎల్ ఎస్ రావు గోపాల్ యాదవ్ , శైలజ ,వివయ్ ,మౌనిక కాంగ్రెస్ నాయకులు వెంకటరెడ్డి, బాల్ రెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కావాలి



**-చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కార్పొరేటర్ దేదీప్య**

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: పోలియో బాధితులు లేని సమాజ నిర్మాణంకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ పేర్కొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా ఆదివారం డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్ బస్తీ దవాఖానాలో చిన్నారులకు ఆమె పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దేదీప్య విజయ్ మాట్లాడుతూ పోలియో మహమ్మారిని తరిమి వేయడానికి ప్రతి చిన్నారికి రెండు చుక్కల పోలియో డ్రాప్స్ వేయించడం మనందరి బాధ్యత అని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌తోపాటు బీఆర్ఎస్ నేతలు విజయ్ ముదిరాజ్, శ్యాంరావు ముదిరాజ్, పూజారి బాల్‌రాజ్, నర్సింగ్‌రావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ నగర్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కార్పొరేటర్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పోలియో వ్యాధి నివారణ ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ అన్నారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా కార్పోరేటర్ హిమాయత్ నగర్ లోని వార్డ్ ఆఫీసులో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జి.రామన్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... జీరో నుంచి ఐదు సంవత్సరాల వయసున్న చిన్నారులకు తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలి అన్నారు. అంగవైకల్యం లేని చిన్నారులు దేశాభివృ‌ాఎద్ధిలో భాగస్వామ్యలవుతారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న క్యాంపులలో పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలువు నిచ్చారు. అనంతరం డివిజన్లోని పలు పోలియో చుక్కల కేంద్రాలను సందర్శించి ఆరోగ్య సిబ్బందితో మాట్లాడారు. సాయంత్రం వరకు ఓపికతో చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని విజ్ఞప్తి చేశారు. పలువురు కార్యకర్తలను బస్తీలకు పంపి పోలియో చుక్కల సమాచారాన్ని అందజేసి, చిన్నారులను కేంద్రాలకు తెచ్చేలా ఏర్పాటు చేశారు. డివిజన్లో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడంలో కార్పొరేటర్ దంపతులు తీవ్రంగా కృాఎషి చేశారు. ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యతను ఈ సందర్భంగా నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బిండియా, సుజాత, కొండయ్య, హితేష్ ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## పోలియో చుక్కలు వేయిద్దాం

**-పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం -బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్ రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్-2 సంక్షేమ సంఘం భవనంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు చుక్కలు జీవితానికి ఒక మెట్టు అన్నారు. 0-5 లో సంవత్సరాల లోపు పిల్లలను పోలియో మహమ్మారి నుండి కాపాడుకోవడానికి భవిష్యత్తులో వారు ఆరోగ్యంగా ఉండడానికి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ బిడ్డలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భూపాల్‌రెడ్డి, కాలనీ అధ్యక్షులు శివకుమార్, సెక్రటరీ మోహన్‌రెడ్డి, బిజెవైఎం నాయకులు పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడోజు వారి పెళ్లి వేడుకల్లో పాల్గొన్న కౌలె జగన్నాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని సింగిరెడ్డి శివారెడ్డి గార్డెన్స్‌లో జరిగిన మేడోజు వారి పెళ్లి వేడుకల్లో అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం మహాసభ నాయకులతో కలిసి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. మేడోజు ఉమారాణి వెంకటచారిల కుమారుడు శశాంక్‌చారి, పున్నోజు శారద వీరాచారిల కుమార్తె మౌనిక వివాహ వేడుక సింగిరెడ్డి శివారెడ్డి గార్డెన్స్‌లో ఆదివారం జరిగింది. వేడుకలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ నాయకులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పాల్గొన్న వారిలో కౌలె జగన్నాదం, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి ఇంద్రాల అశ్విని, ఐక్య సంఘం కార్యదర్శి సుజాత, మనోజ్, అనంతుల బ్రహ్మాచారి, ఎర్రంజు రవి, ఐక్య సంఘం మహిళా అధ్యక్షురాలు కవిత తదితరులు పాల్గొన్నారు...

## అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా మొయినుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మొహమ్మద్ మొయినుద్దీన్ ను నియమించినట్లు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ఆదివారం పార్టీ కార్యాలయంలో మొయినుద్దీన్‌కు నియామక పత్రం అందజేసారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ డివిజన్లోని ప్రతిఒక్కరిని నాయకులను, కార్యకర్తలను కలుపుకుపోవాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి అభ్యర్థి గెలుపునకు కృాషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా రావు, తూము సంతోష్, పర్వత్‌నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకన్న, వులి శివకుమార్ గౌడ్, లక్ష్మయ్య, కనకయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

## కాప్రాలో ఉచిత వైద్య శిబిరం



కాప్రా, మేజర్ న్యూస్.. వైద్య శిబిరలను సద్వినియోగం చేసుకోవాలని కాప్రా డివిజన్ కార్పోరేటర్ స్వర్ణరాజు శివమణి పేర్కోన్నారు. లయన్ క్లబ్ ఆఫ్ క్యాసా ఎ ఎస్ రావు నగర్ ఆధ్వర్యంలో మడి హాస్పిటల్ కుషాయిగుడు సౌజన్యంతో కాప్రా డివిజన్లోని ఎన్ ఆర్ ఐ కాలనీ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం కార్పోరేటర్ స్వర్ణరాజు ప్రారంబించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరిక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ క్లబ్, సన్నీడ్ హాస్పిటల్ వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంట్ డాక్టర్ దీనేష్, అనిష్, ఫఫెన్ కుమర్ లయన్ క్లబ్ ప్రతినిధులు విజయ్ కుమార్, శ్రీదేవి ధబదలీ రాజు కాలనీ వాసులు రవి. నిఖిల్ రమేష్ కుమార్ తదిరతులు పాల్గొన్నారు.

## 21వ డివిజన్ అధ్యక్షులుగా జక్కుల భాస్కర్





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని 21వ డివిజన్ అధ్యక్షులుగా జక్కుల భాస్కర్ నియమితులయ్యారు. ఆదివారం భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ ఇంచార్జి చామకూర మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు భాషవోని కొండల్ ముదిరాజ్ ఆయనకు నియామకపత్రం అందజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తనపై నమ్మకంతో ఈబాధ్యత అప్పగించిన మహేందర్‌రెడ్డి, కొండల్‌ముదిరాజ్‌లకు జక్కుల భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యురాలు భూమా విజయ పౌల్, ప్రధాన కార్యదర్శి రెడ్డిశెట్టి మహేష్, చింతల స్వప్న, ప్రదీప్‌తదితరులు ఉన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ సామల హేమ చిలకలగూడా మరియు శ్రీనివాస్ నగర్ యూపిహెచ్‌ఎస్‌లలో పల్స్ పోలియో కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు వచ్చే అనేక వ్యాధుల్లో పోలియో ఒకటి. ఇది వస్తే పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి, కాళ్లు, చేతులూ వంకర అవుతాయి. కొన్ని కేసుల్లో మెదడుకి కూడా వ్యాపిస్తోంది. ఇలా అవయవాలకు వైకల్యం సంభవిస్తుంది అని ఇది అంటువ్యాధి కాదు. అదే చుక్కల మందు. ఈ మందును పుట్టిన పిల్లల నుంచి 5 ఏళ్ల వయసు లోపు పిల్లలకు ఏటా ఒక రోజు ఉచితంగా వేస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూపిహెచ్‌ఎస్ ఇంచార్జి సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం.రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాల్గవ తరగతి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ నాయకత్వంలో శనివారం మధ్యాహ్నం నాంపల్లి గృహకల్పలోని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కేంద్ర కార్యాలయంవద్ద సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ సంఘం ప్రతినిధులతోకల్సి సి.ఎం. ఏనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కొండూరు గంగాధర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన రాష్ట్ర సంఘం 33 జిల్లాల్లో తిరుగుతూ అన్ని జిల్లాల్లో సంఘాలను బలోపేతం చేస్తూ జిల్లా సంఘంలో సభ్యులుగా చేరాలని కోరడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం 5వ తేదిలోపల నెలసరి జీతాలను ఇస్తానని చెప్పి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు ప్రత్యేకంగా తమ సంఘం తరపున సి.ఎం. రేవంత్‌రెడ్డికి,రాష్ర మంత్రివర్గానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 5వ తేదివరకు జిల్లా,పట్టణ,తాలుకా,మండల కేంద్రాల్లో తమ సంఘం ప్రతినిధులు సి.ఎం. రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసేందుకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో తగిన నిర్ణయం తీసుకోడమేగాక, సంఘం నిర్ణయాన్నికూడ అన్ని జిల్లాల కార్యవర్గం ప్రతినిధులు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఖాదర్ బిన్ హసన్,రాష్ట్ర కోశాధికారి కె. ధన్‌రాజ్,రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ తాహెర్,భరత్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి. శ్రీనివాస్,రాష్ట్ర క్యావర్గ సభ్యులు బి. కార్తీక్,హైదరాబాద్ నగర శాఖ సభ్యులు నర్సింహాచారి, శివకుమార్,ధనంజయ్,రవితేజ,శశివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో జీవించాలి : మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్ :ఆధ్యాత్మిక చింతనతో జీవనం సాగించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన ఆయన ముందుగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో ఆధ్యాత్మికతతో ఉండటం అలవాటు చేసుకోవాలన్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ప్రశాంతత ఉండటం లేదన్నారు. మానసిక ప్రశాంతత చాలా అవసరమన్నారు. ఇది దైవ చింతనలోనే లభిస్తుందన్నారు. చేసే పని మీద ఏకాగ్రత ఉండాలన్న మానసిక ప్రశాంతత ఉండాలన్నారు. అందుకే ఈ కాలంలో అందరికి దైవం మీద నమ్మకం పెరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్జునరావు, వీరప్ప, మాజీ ఎంపీటీసీ రాఘవరెడ్డి, కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసం జవాన్లు చట్టసభల్లోకి ప్రవేశించాలి

## భారతీయ జవాన్ కిసాన్ పార్టీ నేతల




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జవాన్లుగా దేశ బోర్డర్లలో జీవితాలను త్యాగం చేసిన, ప్రభుత్వాల నుండి తమకు దక్కాల్సిన బెనిఫిట్స్ అందడం లేదని భారతీయ జవాన్ కిసాన్ పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం బషీర్బాగ్లోని దేశోద్ధారక భవనంలో వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన ముఖ్య నాయకులతో కలిసి పార్టీ జాతీయ నేతలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తాము దేశవ్యాప్తంగా జవాన్లను, కిసాన్లను 523 స్థానాల్లో అభ్యర్థులుగా పోటీకి నిలువుతున్నామని అన్నారు. తమ పార్టీ ఢిల్లీ ప్రధాన కేంద్రంగా 2021లో స్థాపించామని తెలిపారు. ఓట్లేసి గెలిపించిన నాయకులు తమ బాధ్యతలను విస్మరిస్తున్నారని ఆవేదన చెందారు. రిటైర్డ్ జవాన్లు ఎన్నికల్లో పోటీ చేసి తమ గొంతును చట్టసభల్లో వినిపించేందుకు సిద్ధమయ్యారని చెప్పారు. తమ పార్టీ వన్ నేషన్ వన్ టాక్స్ ,వన్ కంట్రీ వన్ ఎడ్యుకేషన్, మహిళా సాధికారిక, టోల్ ఫ్రీ రోడ్, ఉచిత విద్య ,వైద్యం, పంటలకు మద్దతు ధరలను తమ ఎజెండాగా ముందుకు పోతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మొదటి పార్లమెంట్ అభ్యర్థిగా మల్కాజిగిరి స్థానానికి సురేష్ కుమార్ ను ప్రకటించారు. తాము అధికారంలోకొస్తే రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ పునరుద్ధరిస్తామని, అగ్ని వీర్ ను తొలగిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో వివిధ రాష్ట్రాల్లో పోటీ చేయనున్న అభ్యర్థులను ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెకెపి పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకుల కమిటీని ప్రకటించారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ కార్యదర్శి సురేష్ కుమార్, జాతీయ కోఆర్డినేటర్ సుదర్శ మోహన్ రావు, జాతీయ ఉపాధ్యక్షులు కేవన్ నాయక్, జాతీయ కన్వీనర్ రాధాకృష్ణ తెలంగాణ కోఆర్డినేటర్ బూర సైదయ్య గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు ఎండి రఫీ, సౌత్ జోన్ కోఆర్డినేటర్ బి. కృష్ణమూర్తి, ఏపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జయంతి, ఏపీ అధ్యక్షులు ఆంజనేయులు, మహారాష్ట్ర అధ్యక్షులు కోపత్రావు దాతే, అబ్దుల్ సలాం, రమణ స్వామీజీ, చంద్రశేఖర్ ,రామారావు, బి చంద్రశేఖర్, ప్రకాష్ కూరపాటి, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అందోళన కలిగిస్తున్న చైల్డ్ ఓబేసిటి

**-2035 నాటికి భారతదేశంలో 29 మిలియన్ల మంది ఊబకాయం బారిన పడవచ్చు -కలిసి కట్టుగా ఊబకాయాన్ని అరికట్టాలి : డాక్టర్ విమలాకర్ రెడ్డి**



హైదరాబాద్,మేజర్ న్యూస్ : వరల్డ్ ఒబేసిటీ డే సందర్భంగా ఆందోళన కలిగిస్తున్న ఊబకాయం (అధిక బరువు) పై దృష్టి సారించడంతో పాటు వరల్డ్ ఒబేసిటీ డే సందర్భంగా ప్రకటించిన థీం ప్రతీ ఒక్కరు ఊబకాయం గురించి మాట్లాడుకోవాలనే థీం గురించి ఒక వైద్యుడిగా అవగాహన కల్పించడంతో పాటు ప్రజల్లో మార్పు తీసుకువచ్చేందుకు తన వంతుగా కృషిచేస్తానని కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్, మినిమల్లీ బేరియాట్రిక్ అండ్ లివర్ ట్రాన్స్ప్లాంట్ సర్జన్ డాక్టర్ విమలాకర్ రెడ్డి తెలిపారు. ఊబకాయం కారణంగా గుండె జబ్బులు, మధుమేహం, కీళ్ల నొప్పులతో పాటు శ్వాసకోస సమస్యలకు దారితీస్తుందని,కిడ్నీలు,నాడీ వ్యవస్థ పై ప్రభావం చూపడంతో అనేక రకాల సమస్యలకు కారణమంతుందన్నారు. మానసిక ఆందోనతో పాటు రోజు వారి కార్యక్రమాకు ఇబ్బందికరంగా మారుతుందన్నారు. ముఖ్యంగా చైల్డ్ ఓబేసిసిటి పెరుగుతుండటం ఆందోళనకరంగా మారుతుందని ,రాబోయే 2035 నాటికి భారతదేశంలో 29 మిలియన్ల మంది ఊబకాయం బారిన పడతారని సర్వేల అంచనాలు చెప్తుండటం ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. ఈ పరిస్థితిని అదిగమించేందుకు ప్రతి ఒక్కరిలో ఊబకాయం గురించి బహిరంగంగా మాట్లాడుతకోవడంతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన చర్యలపై మరింత విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరముంది అన్నారు. మార్చి-4న వరల్డ్ ఓటేసిటి డే సందర్భంగా ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,రాబోయే రోజుల్లో ప్రతి నలుగురి లో ఒకరు ఊబకాయంతో బాధపడవచ్చని చెప్తున్న సర్వేల ఆధారంగా ఊబకాయం బారిన పడకుండా జాగ్రత్త పడాలని, ఫిజికల్ ఎక్సర్సైజ్తో పాటు పౌష్టిక ఆహారం, ఒత్తిడిలేని జీవితాన్ని గడపడం వల్ల ఆరోగ్యకారమైన జీవితాన్ని సొంతం చేసుకోవచ్చని డాక్టర్ విమలాకర్ రెడ్డి తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది పిల్లలు ఊబకాయం బారిన పడుతున్నారని, నిశ్చల జీవనశైలి, జంక్ ఫుడ్స్, స్క్రీన్లకు అతుక్కుపోయి ఉండటం, ఫిజికల్ యాక్టివిటీ లేకపోవడం వంటి కారణాల వల్ల పిల్లల్లో బాడీమాస్ ఇండెక్స్ (బిఎంఐ) పెరిగి ఊబకాయం బారిన పడుతున్నారు అని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని కలిసికట్టుగా అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.

# పోలియో కేంద్రాలను సందర్శించిన విద్యకల్పన ఏకాంత్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్, విద్యకల్పన ఏకాంత్ గౌడ్ రిక్షాపుల్లర్ కాలనీ వెంకటేశ్వర్ నగర్ బాగ్ అమీర్ లలో పోలియో కేంద్రాలను సందర్శించి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈసందర్భంగా విద్యకల్పన ఏకాంత్ గౌడ్ మాట్లాడుతు ఐదుసంవత్సరాల లోపు పిల్లలకు ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయిచ్చాలని పోలియో రహిత సమాజాన్ని నిర్మిచాలని అన్నరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్వాల్ భాస్కర్, పల్నాటి అశోక్, గణేష్ గౌడ్, గుండడి యాదగిరి, జీతేందర్, బోడ అశోక్, బొట్టు శ్రీను, నాగరాజు, వినోద్, నవీన్, షాలిని, నాగమణి తదితరులు పాల్గొన్నరు,

# మహిళలు చైతన్యవంతులవ్వాలి

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆదివారం నిజాంపేట రోడ్డులోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో వైష్ణవి క్యాటరర్స్ అధినేత వైష్ణవి ప్రసాద్ , ప్రముఖ బ్యాడ్మింటన్ ప్లేయర్ గురజాడ విద్య , ప్రముఖ వైద్యులు డాక్టర్ వంగల సీతాలక్ష్మి, డాక్టర్ మాధురి , ఆధ్యాత్మిక వేత సన్నిధానం లక్ష్మి, సామాజిక వేత్త నడింపల్లి యమునా పాఠక్ , ఆశాజ్యోతి అధ్యక్షురాలు మల్యాల రమణి, పారిశ్రామిక వేత్త రాధాకృష్ణమూర్తిలు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైష్ణవీ ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా రాజకీయంగా చైతన్యవంతులు కావాలని పిలువునిచ్చారు. ఇప్పటికే ఎన్నో రంగాలలో మహిళలు తమ శక్తి సామర్థ్యాలు చాటుతూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా రంగాలలో ప్రావీణ్యత చాటుతున్న మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కామాక్షి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు శంకర్, నర్సింహారావు , సుధాకర్, కరుణాకర్, భువనేశ్వరి, కల్యాణి, జయక్ష్మి, తెన్నేటి రమణ, పీఆర్కే మూర్తి,విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, పద్మ, రమాదేవి, విజయ్కుమార్, జ్యోతి, లలిత, శశిధర్, తదితరులు పాల్గొన్నారు.అనంతరం క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.

## వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీలో చేరిన పూజారి శ్రీను



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : వర్కర్స్ పార్టీ సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి సిపిఐ పార్టీ నాయకులు కామ్రేడ్ పూజారి శ్రీను ఆదివారం కొత్తపేటలోని పార్టీ రాష్ట్ర కార్యాలయం వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగా చారి పార్టీ కండువాతో సాధనంగా ఆహ్వానించారు. హాయ్ మండి మాట్లాడుతూ నేడు ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పార్టీలపై చేస్తున్న పోరాటానికి ఆకర్షితులై నేడు పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పూజారి శ్రీను ప్రసంగిస్తూ గతంలో అఖిల భారత యువజన సమాఖ్య ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శిగా, సిపిఐ రంగారెడ్డి జిల్లా పార్టీలో సమితిసభ్యులుగా, ఇండ్ల కోసం భూ పోరాటాలు బలమైన ఉద్యమాలు చేశానని , సిపిఐ పార్టీలో గత 30 సంవత్సరాలుగా పని చేసిన, తగిన గుర్తింపు ఇవ్వలేదనిఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక కర్షక రాజ్యాధికారం లక్ష్యంగా పనిచేస్తుందని, పార్టీ బలోపేతం కోసంప్రతి ఒక్కరి పైన ఉందని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లోవర్కర్స్ పార్టీ పోటీ చేస్తుందని పాండురంగ చారి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కొప్పు యాదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వి రాములు కమిటీ సభ్యులు దెందే అయోధ్యపాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజానికై కృషి చేద్దాం : మహేందర్ నాయక్



కూకట్పల్లి మేజర్ న్యూస్: పోలియో రహిత సమాజానికై ప్రతిఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని దీనబందుకాలనీ సొసైటీ అధ్యక్షులు మాలోత్ మహేందర్ నాయక్ అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం సొసైటీ కార్యాలయంలో కాలనీలోని చిన్నారులకు మహేందర్ నాయక్ పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు బాధ్యతగా నడుచుకొని చిన్నారులకు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించి వారికి బంగారు భవిష్యత్తును అందించాలని కోరారు. పోలియో రహిత సమాజానికై పౌరులు పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఎన్.మంజుల, అశావర్కర్లు ఎం.కరుణ, బి.రాజేశ్వరీ, సుశీలమ్మ ప్రభ్యాఎతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో మాదక ద్రవ్యాల ముప్పునుంచి విముక్తికోసం విద్యార్థులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం





సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃహైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్సిఎస్సి),హైదరాబాద్ సిటీ కమీషనర్ కె.శ్రీనివాస్రెడ్డిల సంయుక్త ఆద్వర్యంలో ఆదివారం బంజారహిల్స్లోని ఐ.సి.సి.సి. సెంటర్లో సిటీ పోలీస్,కె.జి.ఎస్.ఎస. హెచ్.సి.ఎస్.సి.,యాంటీ నార్కోటిక్స్ ఫోరం జాయింట్ సెక్రెటరి శ్రీకాంత్ల సమక్షంలో పాఠశాలల యాజమాన్యాలనుంచి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యాంటీ నార్కోటిక్స్ గ్రూప్స్ జాయింట్ డైరెక్టర్ కె.జి.ఎస్.ఎస్. శ్రీకాంత్,విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి బుర్రా వేంకటేశం,కమీషనర్ దేవసేనా,రాష్ట్ర డి.జి.పి. సందీప్ శాండిల్యా,హెచ్.సి.ఎస్.సి. సలహాదారులు భరణి ఆరోల్లు పాల్గొని కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి,ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్,సైబరాబాద్,రాచకొండ కమీషనరేట్కు సంబంధించిన పోలీస్ కమీషనర్లు కె. శ్రీనివాస్రెడ్డి,అవినాష్ మహంతి, తరుణ్ జోషిల సమక్షంలో ప్రత్యేకంగా విద్యార్థుల్లో మాదక ద్రవ్యాల దుర్వినియోగం ముప్పుపై ప్రత్యేకంగా విద్యార్థులకు తగిన అవగాహన కల్పించారు. విద్యార్థులకు తగినంత జీవన నైపుణ్యాలతో శిక్షణ ఇవ్వడం గురించి ముఖ్య అతిథులు ప్రసంగించారు. మాదక ద్రవ్యాల వ్యసనాలు,జీవితంలోని ఇతర సవాళ్ళను ఏదుర్కొనడమేగాక వాటిని అభివృద్ధి చేయడానికి ఏకైన మార్గం బాగా ఉండాలని విద్యార్థులకు ముఖ్య అతిథులు సూచించారు. లైఫ్ స్కిల్స్ ట్రైనింగ్ మాన్యువల్ ఆలోచనాత్మకం గురించి నార్కోటిక్ జాయింట్ సెక్రెటరి కె.జి.ఎస్.ఎస్. శ్రీకాంత్ సంయుక్తంగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వేయ్యికిపైగా పాఠశాలలనుంచి విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,పాఠశాలల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.

## కాసాల రామస్వామి లక్ష్మీదేవి మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్

### - ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్





సికింద్రాబాద్ మేజర్ న్యూస్; క్రీడాకారులు తమ ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని మాజీమంత్రి, సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం మోండా డివిజన్ ఆదయ్య నగర్ గ్రౌండ్ లో కాసాల రామస్వామి లక్ష్మీదేవి మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించే ఒకరోజు వాలీబాల్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి పోటీలను క్రీడాకారులు వేదికగా చేసుకొని రాష్ట్ర, జాతీయ, ఉన్నత స్థాయి పోటీలకు హాజరయ్యే విధంగా అర్హత సాధించాలని చెప్పారు. ఈ పోటీలలో బాయ్స్ 4, గర్ల్స టీమ్ లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, ఆదయ్య నగర్ వాలీబాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దినేష్ ఆనంద్, సెక్రెటరీ విజయానంద్, మల్లేష్, భీమ్ రావ్, త్రిభువన్ తదితరులు పాల్గొన్నారు.

### కురుక్షేత్రం ధామంలో శ్రీమద్ భగవద్గీత (జ్ఞాన్)అన్నదాన సమితి భవన భూమి పూజను నిర్వహించిన తాడూరి విశ్వేశ్వర్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃహర్యానా రాష్ట్రంలోగల కురుక్షేత్రం మోక్ష ధామంలో రెండువేలకుపైగా గజాల విస్తీర్ణంలో అధునీక హంగులతో శ్రీమద్ భగవద్గీత అన్నదాన సమితి భవన నిర్మాణ ంకోసం శ్రీగీతా భవన్ ఆచార్యులు,అదనపు సెక్రెటరి, భవన నిర్వాహకులు తాడూరి విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ భూమి పూజ కార్యక్రమంలో తాడూరి విశ్వేశ్వర్ దంపతులుకల్సి నిర్వహించారు. సుమారు కోటిన్నర వ్యయంతో అధునీక హంగులతో నిత్యా అన్నదాన భవనంతోపాటు అక్కడ నివసించేందుకు ప్రత్యేకంగా గదులుకూడ నిర్మిస్తున్నట్లు,ఈనెల 12వ తేదిన భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తాడూరి విశ్వేశ్వర్ "మేజర్న్యూస్"కు తెలిపారు. ఈ భవన నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని,అందుకు ఫోన్ నెం.9290444203 అనే నెంబర్ను సంప్రదించాలని తాడూరి విశ్వేశ్వర్ కోరారు.

## ఎంపీ అనిల్కు సత్కారం..



రాజ్యసభకు నూతనంగా ఎన్నికైన అనిల్ కుమార్ యాదవ్ ను ముషీరాబాద్ కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సత్కరించాయి;ముషీరాబాద్ మేజర్ న్యూస్

### డ్రైనేజీ మ్యాన్హెూల్లో మృతి చెందిన కుటుంబాలకు రూ.15లక్షల ఆర్థిక సహాయం అందజేత

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃజియాగూడ పురానాపూల్ బైపాస్ రోడ్డులో సివరేజీ పైప్లైన్ మ్యాన్హోల్ నిర్మాణ పనులు చేపడుతుండగా ప్రమాదవశాత్తుగా విష వాయువులు, గ్యాస్తో ఊపిరి ఆడకపోవడంతో ముగ్గురు కూలీలు మృతి చెందిన నేపథ్యంలో మృతులు హనుమంత్,శ్రీనివాస్,వెంకటరాములు మ్యాన్హోల్లో దుర్మరణం పొందడం ఎంతో బాధకరమైన సంఘటన అని, తనవంతు బాధ్యతగా మృతుల కుటుంబీలకు ఒక్కోక్కరికి రూ. 15లక్షల ఆర్థిక సహాయానిన మృతుల కుటుంబాల భార్యలకు అందజేయడం జరిగిందని అయ్యప్ప ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ప్రతినిధి శంకర్గౌడ్ తెలిపారు. తమ కంపెనీ ప్రతినిధులు అందరు స్పందించి, చనిపోయిన వారికి ఉస్మానియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి, మృత దేహాలను ప్రత్యేక అంబులెన్స్లో వారి స్వగ్రామాలకు తరలివెళ్ళించేందుకు తగిన ఆర్థిక సహాయంను అందించారని ఆయన చెప్పారు. భవిష్యత్తులో వారి కుటుంబాలకు తమ కంపెనీ అండగా నిలుస్తుందన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గన్ ఫౌండ్రీ డివిజన్ లోని ఇస్సామీయా బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ ,సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మజతో కలిసి పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు చిన్నారులకు ఈ సందర్భంగా కార్పొరేటర్ పోలియో చుక్కలను వేశారు. సమాజం నుండి పోలియో వ్యాధిని పారద్రోలడం ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు భీ్మ్ ఓం ప్రకాష్, ఆరోగ్య సిబ్బంది, బిజెపి కార్యకర్తలు, చిన్నారులు పాల్గొన్నారు.

### నిండు జీవితానికి రెండు చుక్కలు: రవి శేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్ న్యూస్ : రెండు చుక్కలు వేయించండి పోలియో పై విజయం సాధించండి అని కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి. రవి శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం యూసఫ్ గూడా చెక్ పోస్ట్ వద్ద గవర్నమెంట్ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన పోలియోచుక్కల కేంద్రాన్ని ఆయన సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఇది బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కునే ఏకైక మార్గమని పోలియో చుక్కలు వేయిద్దాం పోలియోరహిత సమాజాన్ని సృాఎష్టిద్దాం..అని ఈసందర్భముగా డాక్టర్ రవి శేఖర్ రెడ్డి అన్నారు.

### నిండు జీవితానికి రెండు చుక్కలు: పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్



అల్లాపూర్, మేజర్ న్యూస్ : రెండు చుక్కలు వేయించండి పోలియో పై విజయం సాధించండి అని బీజేపీ మేడ్చల్ జిల్లా సెక్రటరీ పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం అల్లాపూర్ డివిజన్ లో శ్రీ వివేకానంద నగర్ కమిటీ హాల్లో ఏర్పాటు చేసిన పోలియోచుక్కల కేంద్రాన్ని ఆయన సందర్శించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఇది బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కునే ఏకైక మార్గమని పోలియో చుక్కలు వేయిద్దాం పోలియోరహిత సమాజాన్ని సృాఎష్టిద్దాం..అని ఈసందర్భముగా ఆయన అన్నారు.

### పుట్టా రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఏపీ డీప్యూటీ సీఎం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇటీవల అనా రోగ్యం తో మృాఎతి చెం దిన ప్రముఖ స్వతంత్ర సమరయోధులు అమ రయ్య శెట్టి కోడలు, ప్రముఖ గాంధీయవాది పుట్టా రామలింగస్వామి సతీమణి, ప్రముఖ సోషల్ వర్కర్ పుట్టా రామకృాఎష్ణ తల్లి పుట్టా వీరలక్ష్మి(90) 12వ రోజు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం బి.ముత్యాలనాయుడు ఆదివారం రామకృాఎష్ణ స్వగృాఎహం కి హాజరై నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వీరలక్ష్మి చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. అనంతరం రామకృాఎష్ణ తో పాటు ఆయన సోదరులు పుట్టా గంగయ్య, అమరయ్య గుప్తా, శ్రీనివాస్ రావు, నానాజీ లతో మాట్లాడి ఓదార్చారు. పెద్ద కుటుంబం, ఆనాటి ఉమ్మడి కుటుంబాల గురించి డిప్యూటీ సీఎం బి.ముత్యాలనాయుడు మాట్లాడారు. కార్యక్రమం లో స్థానిక ఎంపీపీలు రాజారాం, పెదబాబు, కళావతి, బి.శ్రీనివాస్, కే.శ్రీధర్, వరాహాలు తదతర స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పరిషత్ యువ కవయిత్రుల అధ్యయన శిబిరానికి విశేష స్పందన



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలుగు సాహిత్య వికాసానికి కొత్త తరాన్ని తయారు చేయాలన్న సంకల్పంతో తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న కార్యక్రమాల పరంపరలో ఆదివారం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర స్థాయి యువ కవయిత్రుల సమ్మేళనానికి విశేషమైన స్పందన లభించింది. వివిధ ప్రాంతాలకు చెందిన డిగ్రీ స్థాయి విద్యార్థినులు 80 మందికి పైగా హాజరై కవిత్వ రచనలో మెలకువలు అధ్యయనం చేశారు. వచన కవిత్వం రాయడానికి నియమాలు ఏమీ లేకపోయినా వస్తు వైవిధ్యం, శిల్ప నవ్యత ఉండాలని, పాఠకులకు ఆసక్తి కలిగించే శీర్షిక తో ప్రారంభించి కవితను కడదాకా చదివించే విధంగా మంచి ఎత్తుగడ, నిర్వహణ దక్షత, ఆకట్టుకునే ముగింపు కవితకు చాలా అవసరమని వక్తలు అన్నారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షో పన్యాసం చేస్తూ మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, దేవులపల్లి రామానుజరావు, డాక్టర్ సి.నారాయణరెడ్డి వంటి మహనీయులు నడిపి నిలిపిన సారస్వత పరిషత్తు తెలంగాణ భాషా సంస్కృతుల పరిరక్షణకు నిరంతర కృషి కొనసాగిస్తున్నదని తెలిపారు. సూర్యచంద్రుల్లా అన్నీ రోజూ అందరికీ కనిపించేవే అయినా దర్శించడంలో, దర్శింప చేయడంలో కవి కొత్తదనాన్ని చూపాలని అన్నారు.ప్రముఖ కవి డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి ప్రధానోపన్యాసం చేస్తూ మనిషి తనను తాను సంస్కరించుకొని, కవిగా ఇతరులను సంస్కరించడానికి రాసేదే కవిత్వం అని తెలిపారు. కవిత్వం హృదయ ప్రక్షాళన ప్రక్రియ అని చెప్పారు. కవిత్వం రాయడం ఎంత సులభమో అంత కష్టమని, ఒక మంచి కవిత రాయటం వెనుక ఎంతో ఊహా శక్తి, సృజన శక్తి ఉండాలని తెలిపారు. ఏ ఇతివృత్తాన్ని ఎందుకున్నా శీర్షిక నుంచి ముగింపు వరకు అపూర్వంగా, నవనవంగా ఉండాలని పేర్కొన్నారు.ప్రముఖ కవి దర్భశయనం శ్రీనివాసాచార్య మాట్లాడుతూ చూడటం, వినడం కవిత్వానికి రెండు కళ్ళలాంటివన్నారు. మొదటిది చూడడం, రెండవది చూసిందాన్ని వినడం, విన్నదాన్ని మననం చేసుకోవడం కవికి ముఖ్యంగా ఉండవలసిన లక్షణాలని అన్నారు. మన చుట్టూ ఉన్న సౌందర్యాన్ని, బాధను చూసి, విని కవిత్వం లోకి తీసుకురావాలని వివరించారు. పలు కవితలను సోదాహరణంగా విశ్లేషించారు.పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతో పన్యాసం చేస్తూ ఇటీవల నిర్వహించిన రచయితల సమ్మేళనంలో 200 మంది యువ కవయిత్రులు, రచయితలు పాల్గొన్నారని, దానికి కొనసాగింపుగా కవిత్వ అధ్యయన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు.ప్రముఖ కవయిత్రి ,సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దాసోజు పద్మావతి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు పరిషత్తు కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ప్రముఖ బాలసాహిత్యవేత్త గరిపెల్లి అశోక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం కృషి చేద్దాం : కమిషనర్ ఎల్ తాజ్ మోహన్‌రెడ్డి





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ ఎల్ తాజ్ మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈకార్యక్రమంలో వైద్యురాలు సుష్మ, అంగన్‌వాడి సిబ్బంది, ఆరోగ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీదల బస్తీ నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎన్. సీతారాం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: విశ్వశాంతి యువజన సంఘం, శ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం నూతన కమిటీకి 3వ తేదీ ఆదివారం బస్తీ చరిత్రలో మొదటిసారి నిర్వహించిన ఎన్నికలలో నందారం సీతారాం విజయం సాధించారు. మొత్తం 346 ఓట్లు పోలు కాగా సీతారాం కు 144, వీ.ఆర్. ప్రసాద్ రావుకు 110, కె.ఏ. విద్యాసాగర్ కు 88 ఓట్లు పోలయ్యాయి. ఉత్కంఠగా సాగిన పోరులో సీతారం విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు జీ.ఎం. మల్లేష్, రాజమౌళి, ఆంజనేయులు, సత్యనారాయణ, గోవింద్ కాకా, శ్రీధర్, శ్రీకాంత్, నరేందర్, శేషగిరి రావు (చిట్టి) తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేసిన బీజేపీ నేతలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలోని వెంకటగిరి గణేశ్ మండపం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్థానిక చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ బీజేపీ సీనియర్ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫ్‌నగర్‌లోని బస్తీ దవాఖానాలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన బి.ఆర్.ఎస్. నేత విద్యాసాగర్



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః

ఆసిఫ్‌నగర్‌లోని బస్తీ దవాఖానాలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల మందు కార్యక్రమంను పురస్కరించుకుని బి.ఆర్.ఎస్. నాంపల్లి నియోజకవర్గం సీనియర్ నేత ఎం. విద్యాసాగర్ ప్రత్యేకంగా చిన్నారులకు పోలియో చుక్కల మందును వేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ సంఘం డా. సందీప్,నర్సులు,ఆయలు,ఆశా వర్కర్ల్లు,ఏ.ఎన్.ఎం.లు పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ విగ్రహా విష్కరణలో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి ఎమ్మెల్యే రాజా సింగ్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : పరిగి నియోజకవర్గంలోని పూడూరు మండలం కంకల్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణలో భారతీయ జనతా పార్టీ నాయకులు, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి ఎమ్మెల్యే రాజా సింగ్ కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేఘమాల ప్రభాకర్ గుప్త, మల్లేష్, చైర్మన్ సతీష్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ బూనేటి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నర్సింహా, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు అనిల్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ పటేల్, రవీందర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ బస్తి దవాఖానలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార డా. సత్యం శ్రీరంగం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అద్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అద్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు పాల్గొన్నారు.



ఫతే నగర్ డివిజన్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో భాగంగా భగత్ సింగ్ పార్కులో చిన్నారులకు పోలియో చుక్కలను కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ వేశారు.

## లంగర్‌హౌజ్‌లో ప్రక్కన చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు శోభ పాండే



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః లంగర్‌హౌజ్‌లోని బస్తీ దవాఖానాలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల మందు కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం సీనియర్ నాయకురాలు శోభ పాండే పలువురు పార్టీ నాయకురాళ్ళతో కల్సి ప్రత్యేకంగా చిన్నారులకు పోలియో చుక్కల మందును వేశారు. ఈ కార్యక్రమంలో నర్సులు,ఆయలు,ఆశా వర్కర్లు,ఏ.ఎన్.ఎం.లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పిల్లలకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే ముఠాగోపాల్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గం లోని వివిధ డివిజన్లో కవడిగూడ డివిజన్ దోమలగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు డిబిఆర్ మిల్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు గాంధీనగర్ డివిజన్ టిఆర్టి ప్రభుత్వ ఆసుపత్రిలో, ముషీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పిల్లలకు పోలియో చుక్కలు వేసిన ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ ముఠాగోపాల్ గాంధీ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ నరేష్, గాంధీనగర్ డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, బోలక్ పూర్ డివిజన్ ప్రెసిడెంట్ వై శ్రీనివాస్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముఠా నరేష్, కార్యదర్శి శ్రీకాంత్, ముచ్చకుర్తి ప్రభాకర్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రాజేష్, రాజశేఖర్ గౌడ్, శ్రీనివాస్ గుప్తా, ఆకుల శ్రీనివాస్, వున్న సత్యనారాయణ, సంతోష్, రవి శంకర్ గుప్తా, స్వరూప, కుమారస్వామి, సుధాకర్, రహీం, శంకర్ గౌడ్, సురేష్, ముఖేష్ రెడ్డి, నర్సింగ్ రావు, గోవింద్, హాజీ పష, శివ ముదిరాజ్, టెంట్ హౌస్ శీను, గోరఖ్నాథ్, దస్తగిరి, డాక్టర్లు అవంతి, భాగ్యలక్ష్మి, ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

## మన పిల్లల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎమ్మెల్యే అరికెపూడి గాధీ





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :5 సంవత్సరాల లోవు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయిద్దాం పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు.వివేకానంద డివిజన్ పరిధిలోని రిక్షా వుల్లర్స్ కాలనీ ప్రభుత్వ పాఠశాల,వెంకటేశ్వర నగర్ బ్లాక్ 33 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, వెంకటేశ్వర నగర్ బస్తి దవాఖాన,మాధవరం నగర్ కాలనీ నాగార్జున హై స్కూల్ లో,కమల ప్రసన్న నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ ,సుమిత్ర నగర్ కనక దుర్గమ్మ అమ్మ వారి టెంపుల్ దగ్గర పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి పోలియో కేంద్రాలలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తో కలిసి సందర్శించి 5 సంవత్సరాల లోవు పిల్లలకు పోలియో చుక్కలు వేసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ,గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు ,వైద్య అధికారులు,వైద్య సిబ్బంది, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మహిళా నాయకురాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో నిర్మూల నకు సహకరించడం అందరి బాధ్యత ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్ మేజర్ న్యూస్ అల్వాల్: పల్స్ పోలియో మహమ్మారిని సమూలం గా నియంత్రించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృాఎషి తో పాటు, ప్రజలు తమ వంతు సహకారం అందిం చాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన, అల్వాల్ ప్రాథ మిక ప్రభుత్వ ఆసుప త్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన, స్థానిక కార్పొరే టర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఐదేళ్ల లోవు ఉన్న చిన్నారులకు పోలి యో డ్రాప్స్ వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మీ పిల్లల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కల మందు వేయించాలని సూచించా రు. ఐదు సంవత్సరముల లోవు ఉన్న పిల్లలకు తప్పకుండా వేయించా లన్నారు. పోలియో రహి త సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్రభుత్వానికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ప్రసన్న కుమా రి, డాక్టర్ సంగీత, సారిక, శ్వేత,రేణుక, శేషు,పద్మ, డి పి హెచ్ అరుణ,స్థానిక నాయకులు డోలి రమేష్, మల్లేష్ గౌడ్, ఢిల్లీ పరమే ష్, కన్న గౌడు,వివిఎన్ రా జు, సరితా, రమేష్ తది తరులు పాల్గొన్నారు.

## రెండు చుక్కలు వేయించండి పోలియోపై విజయం సాధించండి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద





కుత్బుల్లాపూర్ఎం మేజర్ న్యూస్ : చిన్నారులను జీవితాంతం నరకయాతనకు గురి చేసే పోలియో మహమ్మారిని సమాజం నుంచి తరిమివేసేందుకు రెండు చుక్కలు వేయించి, పోలియోపై విజయం సాధించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా 131 కుత్బుల్లాపూర్ డివిజన్ బావునగర్ లో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాజీ కార్పొరేటర్ కే.ఎం. గౌరీష్ లతో కలిసి పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోవు పిల్లలకు తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. నిండైన జీవితానికి రెండు చుక్కలు విధిగా వేయించడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో 131 డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, కిషోర్ చారి, బావునగర్ వెల్ఫేర్ అసోసియేషన్ దూదిమెట్ల కృాఎష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి బాబు, దేవాలయ కమిటీ సభ్యులు సుబ్బారావు, కాలనీవాసులు శ్రీనివాస్, శ్రీధర్, రాజు, మల్యాద్రి, గాంధీ రెడ్డి, బాల్ రెడ్డి నగర్ ప్రెసిడెంట్ దుర్గారెడ్డి, దేవేందర్, పల్స్ పోలియో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్యాన్ని అందించాలి

### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద





కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ :ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు.ఆదివారం 127-రంగారెడ్డి నగర్ డివిజన్ గుడెన్ మెట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రివైవ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీ బండా ప్రకాష్ ముదిరాజ్ తో కలిసి కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ సమాజం ఆరోగ్యంగా ఉండడంలో డాక్టర్ల పాత్ర ఎంతో కీలకమని, సేవా దృాఎక్పథంతో పనిచేస్తూ హాస్పిటల్ యాజమాన్యం మంచి పేరును గడించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్, కుత్బుల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కేయం.గౌరీష్ , సీనియర్ నాయకులు జయరాం, ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ సాయిబాబా, డాక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

## మాదాపూర్ డివిజన్‌లో పల్స్ పోలియో



హైదరాబాద్, మేజర్ న్యూస్: శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు.మాదాపూర్ డివిజన్ లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ దేవావత్ సురేష్ నాయక్, మాదాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి డి.నగేష్ లు అధ్యక్షత వహించి చిన్నరులందరికి పోలియో చుక్కలు అందించేలా దగ్గరుండి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు అనే స్లోగన్ తో ప్రభుత్వం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని తల్లిదండ్రులు అందరూ ఎంతో బాధ్యతతో వినియోగించుకుని, పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృాఎతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషముతో ఉన్నారని అన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# బిజెపిని నిలువరించేందుకు పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తాం

**- ఆప్ పార్టి తెలంగాణా లో రెండు పార్లమెంట్ స్థానాల్లో పోటీ - రాష్ట్ర కోర్ కమిటీ జూమ్ సమావేశంలో నిర్ణయం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఆమ్ ఆద్మీ పార్టి రాష్ట్ర కోర్ కమిటీ జూమ్ సమావేశం ఆదివారం పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ... దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఈడి, సిబిఐ లను ఉపయోగించి, పార్టీ జాతీయ అధినేత అరవింది కేజ్రీవాల్ ను అరెస్టు చేయాలని ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండించారు. కేజ్రీవాల్ ను అరెస్టు చేస్తే ఇండియా కూటమి దెబ్బ తింటుందని మోడీ కలలు కంటున్నారని, కాని మోడీ కలలు కల్లలు అవుతాయని, రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని డాక్టర్ సుధాకర్ అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ అభ్యర్థులు గత పార్లమెంటు ఎన్నికలల్లో చేవెళ్ళ పార్లమెంటు నియోజక వర్గం నుండి వెంకట రెడ్డి గారు, మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజక వర్గం నుండి సుధాకిరణ్ గారు పోటీ చేసి గణనీయమయిన ఓట్లను సాధించడం జరిగింది, ఈ సారి పార్లమెంటు ఎన్నికలలో చేవెళ్ళ, మల్కాజ్ గిరి, పార్లమెంటు నియోజక వర్గాల నుండి పోటికి ఆమ్ ఆద్మీ పార్టి తెలంగాణా కమిటీ సిద్ధం గా వుందని వెల్లడించారు. కేంద్ర పార్టి భాద్యులకి తెలియ చేయడం జరిగిందని, ఇండియా కూటమి అలయన్స్ లో ,ఆ నియోజకవర్గాల ను కేటాయించితే పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ, మిగిలిన అలయన్స్ పార్టీ లతో కలిసి తాము పోటీ చేసి తెలంగాణా రాష్ట్రం లో బిజెపి నీ నిలువ రిస్తామని డాక్టర్ సుధాకర్ స్పష్టం చేశారు.

# నల్గొండ పార్లమెంటు అభ్యర్థిగా అవకాశం కల్పించండి

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి విజ్ఞప్తి.**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుడిగా, నిజాయితీపరుడుగా బీఆర్ఎస్ పార్టీలో గుర్తింపు పొందిన తనకు నల్లగొండ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని జొన్నలగడ్డ రంగారెడ్డి (74) విజ్ఞప్తి చేశారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో వారు విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ... మిర్యాలగూడ నియోజ కవర్గానికి చెందిన తాను1975 నుండి రాజకీయాల్లో కొనసాగుతున్నానని అన్నారు. 2006లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో నల్గొండలో జరిగిన సభలో టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నానని చెప్పారు. నాటినుండి 2009లో మిర్యాలగూడ అసెంబ్లీ ఇన్చార్జిగా, 2012లో రాష్ట కమిటీ ప్రత్యేక ఆహ్వానితునిగా ,2008లో ఆలేరు బై ఎలక్షన్ లో, 2010లో వేములవాడ బై ఎలక్షన్ లో ప్రచారం నిర్వహించారని అన్నారు. 2008లో కోరుట్ల కు ఎన్నికల పరిశీలకునిగా, 2014లో అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, 2018లో నలబోతు భాస్కర రావుల గెలువుకు కృాషి చేశానని వివరించారు. గత 20 సంవత్సరాల నుండి బీఆర్ఎస్ పార్టీ అభివృాఎద్ధి కొరకు నిజాయితీగా పని చేస్తూ, కేసీఆర్ కు తలలో నాలుకగా వ్యవహరించాలని పేర్కొన్నారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో చిన్న అవినీతి ఆరోపణ సైతం లేదని వెల్లడించారు. కావున పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నల్గొండ పార్లమెంటు స్థానానికి తనకు అవకాశం కల్పించాలని జొన్నలగడ్డ రంగారెడ్డి ఈ సందర్భంగా వేడుకున్నారు.

## బజరంగ్ సేనా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏర్రం శ్రీనివాస్‌కు నియామక పత్రాన్ని అందజేసిన లక్ష్మణ్‌రావు



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃతెలంగాణ బజరంగ్ సేనా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏర్రం శ్రీనివాస్‌ను,మెదక్ జిల్లా అధ్యక్షులుగా గోవింద్ ఇండోరియాలకు ఆదివారం సేనా రాష్ట్ర కార్యాలయంలో సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా లక్ష్మణ్‌రావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేనా ప్రతినిధులు సూర్య శుక్లా,వినయ్ తివారి, నంద్ కిశోర్ అగర్వాల్, శ్రీనివాస్ గుప్తా, మనోజ్,అభినయ్ తివారి, సునీల్ అగర్వాల్, అజయ్ నాయుడు,జగదీష్, రామేశ్వర్ మిశ్రా,ఆనంద్ మిశ్రా,రాఘువ కుమార్, సంజయ్ దాయామా చంచల్, సుగంథ్,రాజేందర్ తివారి,నరేష్, రాజరాం తదితరులు పాల్గొన్నారు.

## విజయనగర్‌కాలనీ మహిళా మండలి ప్రక్కన చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సి.ఆర్.స్వరూపారాణి



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃవిజయనగర్ కాలనీలోని మహిళా మండలి ప్రక్కన ఆదివారం పల్స్ పోలియో చుక్కల మందు కార్యక్రమంను పురస్కరించుకుని టి.డి.పి. గ్రేటర్ మహిళా విభాగం సీనియర్ నాయకురాలు,మహిళా మండలి నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి ప్రత్యేకంగా చిన్నారులకు పోలియో చుక్కల మందును వేశారు. ఈ కార్యక్రమంలో నర్సులు,ఆయలు,ఆశా వర్కర్లు,ఏ.ఎన్.ఎం.లు పాల్గొన్నారు.

## పోలియో నివారణ ప్రతి ఒక్కరి ధ్యేయం కావాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా ఆదివారం ప్రారంభమైన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కోటీలోని రీజినల్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ ట్రైనింగ్ సెంటర్ (ఆర్ హెచ్ ఎఫ్ డబ్ల్యూ టి సి) లో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. మనోజ్ రెడ్డి ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు పోలియో వ్యాక్సిన్ వేశారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోలియోని ఎదుర్కోనాలంటే ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న పల్స్ పోలియో క్యాంపులను వినియోగించుకోవాలని అన్నారు. ప్రభుత్వం బస్టాండ్లు ,బస్తీలు, హెల్త్ కేంద్రాలలో ఆరోగ్య సిబ్బందితో పోలియో చుక్కలను రెండు రోజులపాటు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నర్సు బాయ్, సిబ్బంది ఉష, హేమ, తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం అందాలి

**- హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి**

**- ఆటోనగర్ కార్మికుల సదస్సులో సిఐటియు నాయకులు**




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకార్మిక వర్గ ప్రయోజనాలను దెబ్బ తీసే విధంగా, కార్మికులకు నష్టం చేకూరే విధంగా నేటి బిజెపి పాలకవర్గం ముందుకు సాగుతుందని, బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు నాయకులు కూరపాటి రమేష్, కీసరి నర్సిరెడ్డిలు పిలుపునిచ్చారు. ఆటోనగర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం కార్మికులకు ఒక్క రోజు క్లాసుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకవర్గాలు కార్మికులను కులం, మతం పేరుతో విడదీసి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారన్నారు. భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకిక వాదాన్ని తారు మారు చేస్తు హిందూ రాజ్యస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను ముందుకు తీసుకెల్తుందన్నారు. ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి మొదలైన సమస్యలనుండి పేదల దృష్టిని మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేత్రత్వంలోని మత తత్వ శక్తులు కుయక్తులు చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాల జీఓలను సవరించి కనీస వేతనం 26 వేలు తగ్గకుండా వచ్చే విధంగా సవరించాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ కన్వీనర్లు ఎం. వీరయ్య, ఆలేటి ఎల్లయ్య, సిహెచ్. వెంకన్న, పి. రామస్వామి, సిహెచ్. కృష్ణయ్య, ఎం. లింగం, లింగస్వామి, శ్రీనివాస్, చైతన్య, కె. రాములు, యాదయ్య, ఎల్లయ్య, శ్రీనివాస్, అరవింద్, పరుశరాములు, సైదులు, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత

**- అనాధలకు అండగా ఉందాం - చేతనైనంతలో సహకారం అందిద్దాం**

**- సామాజిక కార్యకర్త చేపూరి శంకరయ్య**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజ హితం ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలని, అందులో భాగంగా సమాజంలోని పేదలు, అనాదలకు తమ చేతనైనంతలో సహాయ సహకారాలు అందజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సామాజిక కార్యకర్త, మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అద్యక్షులు చేపూరి శంకరయ్య అన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శాంతినిలయంలో ఉన్న మానసిక వికలాంగులకు ఆదివారం ఆయన అన్నదానం చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వికలాంగులు చిన్న పిల్లలతో సమానమని అలాంటి వారికి తమ వంతు సేవలు అందిస్తున నిర్వాహకులు అభినందనీయులన్నారు. సమాజంలోని పెద్దలు, ఉద్యోగులు, సామాజిక సేవకులు, రాజకీయ నాయకులు తమ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా అనాధాలయాల్లో అన్నదానాలు, ఇతర వస్తువులు అందజేసి తమ వంత సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు భూతం సురేష్, తిరుమలేష్‌గౌడ్, చేపూరి సందీప్, శాంతి నిలయం నిర్వాహకులు పాల్గొన్నారు.

# శివారు కాలనీల్లో పెట్రోలింగ్ పెంచండి

**సిఐ అశోక్‌రెడ్డికి విన్నవించుకున్న శివారు కాలనీల వాసులు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధి బిఎన్‌రెడ్డినగర్ శివారు కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించి పెట్రోలింగ్ పెంచాలని శివారు కాలనీల వాసులు వనస్థలిపురం సిఐ అశోక్‌రెడ్డిని కోరారు. వనస్థలిపురం నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన అశోక్‌రెడ్డిని శివారు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. నగర శివారు ప్రాంతం కావడంతో కాలనీలలో సరైన మౌళిక సదుపాయాలు లేవని, వీధి దీపాలు తగినన్ని లేక పోవడం మూలంగా రాత్రి సమాయాల్లో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని పాదాచారులు, వాహనదారులు దొంగల భయంతో బెంబేలెత్తాల్సిన పరిస్థితి ఉందని అందుకోసం రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ పెంచాలని ఈ సందర్భంగా వారు సిఐని కోరారు. సిఐని కలిసిన వారిలో జక్కిడి సంజీవరెడ్డి, నందకిషోర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.